క్లుప్తంగా

పనులలో నాణ్యత పాటించాలి



కల్వకుర్తి టౌన్: మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతగా చేయాలని మున్సిపల్ చైర్మన్ సత్యం కోరారు. గురువారం 1వ, 21వ వార్డులలో టీయూఎఫ్ఐడీసీ కింద నిర్మిస్తున్న రోడ్లు, మురుగుకాల్వల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ షాహెద్, కౌన్సిలర్లు బాలు, సైదులు, ఏఈ షబ్బీర్ అహ్మద్, కాలనీ వాసులు ఉన్నారు.

దరఖాస్తుదారుల ప్లాట్ల పరిశీలన



పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తులు చేసుకున్న ప్లాట్ల లేఅవుట్లను గురువారం గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగేషు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాట్‌కు సంబంధించిన పత్రాలను గ్రామ పంచాయతీలో సమర్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది రవీందర్, రాజు, చంద్రయ్య, బాలస్వామి పాల్గొన్నారు.

పాఠశాలలో ఎస్టీయూ సభ్యత్వాల నమోదు



లింగాల: మండలంలోని అప్పాయపల్లి, చెన్నంపల్లి, శ్రీరంగాపూర్, పద్మన్నపల్లి, అంబగిరి తదితర పాఠశాలలో గురువారం ఎస్టీయూ మండల శాఖ అధ్యక్షుడు మానుపాటి అరవింద్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త శ్రీధర్‌రావులు సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా కొత్తగా విధుల్లో చేరిన ఉపాధ్యాయుల నుంచి సభ్యత్వాలను స్వీకరించారు. ప్రభుత్వం డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం హర్షనీయమన్నారు. పెండింగ్‌లో ఉన్న 5 డీఏలను వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత : కేసు నమోదు

ఉప్పునుంతల: మండలంలోని కాంసానిపల్లి సమీపంలో గురువారం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు, మండలంలోని పెద్దాపూర్ సమీపంలోని దంపు నుంచి ట్రాక్టర్‌లో ఇసుకను నింపుకొని అచ్చంపేటకు హాజీపూర్ వెళ్లే రోడ్డుమార్గంలో వెళ్తుండగా పోలీసులు తనిఖీ చేశారు. ఎటువంటి అనుమతిపత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్‌ను స్టేషన్‌కు తరలించినట్లు ఏఎస్ఐ రెడ్యానాయక్ తెలిపారు. మొల్గర గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ రాజుపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

వర్షానికి కూలిన ఇల్లు



పెద్దకొత్తపల్లి: మూడు రోజులుగా కురుస్తున్న తుఫాన్ వర్షానికి మండలంలోని యాపట్లలో బుధవారం రాత్రి శ్రీరాములు ఇల్లు కుప్పకూలిపోయింది. ఆ సమయంలో కుటుంబసభ్యులు వేరే గదిలో ఉండటంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఇంట్లో ఉన్న బియ్యం, వంటపాత్రలు, దుస్తులు, ఇతర సామాగ్రి నేలమట్టం అయ్యాయి. బాధితుడిని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

భక్తులకు అన్నదానం

కొల్లాపూర్: పట్టణంలోని వరిదేల శమీవృక్షం వద్ద గురువారం భక్తులకు అన్నదానం చేశారు. దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శమీవృక్షం వద్ద ప్రతిష్ఠించిన దుర్గాదేవి విగ్రహానికి భక్తులు నింపిన ఒడిబియ్యంతో అన్నదానం చేసినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో అర్చకులు దిలీప్‌శర్మ, కౌన్సిలర్ శిరీషయాదవ్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రాంచందర్‌రావు, నాయకులు సురేందర్ సింగ్, కిషోర్‌యాదవ్, కిరణ్‌యాదవ్, పురేందర్, బొమ్మరిల్లు భాస్కర్, శివకృష్ణయాదవ్, ఇరగదిండ్ల పరమేష్, శ్రీనివాసులు, చేపల రాజు, శివ, విజయలక్ష్మి, రాజేశ్వరి ఉన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి



అచ్చంపేటలో పూజలు చేస్తున్న నాయకులు



వంగూరు మండలం ఉల్లంపల్లిలో వాల్మీకి జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే వంశీకృష్ణ

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను నిర్వహించారు. వంగూరు మండలం ఉల్లంపల్లిలో వాల్మీకి జెండాను అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆవిష్కరించారు. అచ్చంపేటలో బోయహక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లేష్ వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేశారు. అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో వాల్మీకి చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొల్లాపూర్‌లో 8, 16 వార్డులలో ఉన్న వాల్మీకి మందిరంలో మున్సిపల్ చైర్‌పర్స్ మేకల రమ్యానాగరాజు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. కుడికిల్ల, ఎన్మన్‌బెట్ల, సింగోటం, చౌటబెట్ల, నర్సింగరావుపల్లి, తదితర గ్రామాలలో బైక్ ర్యాలీ తీశారు. అనంతరం అన్నదానం చేశారు. లింగాల మండల కేంద్రంతో పాటు అంబట్‌పల్లిలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను నిర్వహించారు. కోడేరు, ఊర్కొండలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఏర్పాటు చేశారు.



లింగాలలో ర్యాలీ నిర్వహిస్తున్న వాల్మీకి బోయలు



కొల్లాపూర్‌లో పూజ చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్యనాగరాజు



కోడేరులో వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

నాణ్యమైన విద్య అందించాలి

తాడూరు: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం నియోజకవర్గంలోని వెంకటాపురం, మంతటి పాఠశాలలను ఆయన ఆకస్మిక సందర్శించారు. వెంకటాపూర్‌లోని పాఠశాల తరగతి గదిని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. పాఠ్యపుస్తకాలు, నోటు బుక్కులు ఇచ్చారా అని అడిగి తెలుసుకున్నారు. గణిత సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు, ఎన్ని తరగతులు ఉన్నాయని ఉపాధ్యాయుడు ఉదయ్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. గణితం, ఆంగ్లం సబ్జెక్ట్‌లపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని హెచ్ఎంలను ఆదేశించారు.



విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

పాఠశాల ఆవరణలోని బాలుర మరుగుదొడ్లు, పరిసరాలను పరిశీలించి వాటిని శుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం మంతటిలో నిర్మాణంలో ఉన్న పాఠశాల భవనాన్ని పరిశీలించారు.

బీటీ రోడ్డుకు రూ.9 కోట్లు మంజూరు

చారకొండ: మండలంలోని జూపల్లి నుంచి వంగూరు గేట్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.9 కోట్ల నిధులు మంజూరు అయినట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తెలిపారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గ్రామస్తులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ బాలాజీ సింగ్, డీసీసీ ఉపాధ్యక్షుడు వెంకటయ్య యాదవ్, జిల్లా నాయకులు ముస్తాఫా, యువకులు తాజు, రియాజ్, షబ్బీర్, అక్రం, అజ్జు, రాజు యాదవ్, తిరుపతి తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే కసిరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

నెరవేరనున్న కల

బల్మూర్: మండలంలోని రామాజిపల్లి నుంచి వయా వీరంరాజ్‌పల్లి మీదుగా లింగాల–అచ్చంపేట పీడబ్ల్యూడీ రోడ్డు వరకు మూడు కిలో మీటర్లకుపైగా బీటీ రోడ్డు నిర్మాణం కోసం రూ.3 కోట్లు నిధులు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే వంశీకృష్ణ విలేకరులకు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుస్తున్న ఆయా గ్రామాల ప్రజల కల నెరవేరనుంది. నియోజకవర్గానికి మొత్తం రూ.15 కోట్లు విడుదల అయినట్లు ఆయన పేర్కొన్నారు.

పారదర్శకంగా నిర్వహించాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: బీసీ గణనను పారదర్శకంగా నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం పాలమూరు జిల్లా నాయకులు కాళ్ల నిరంజన్ అన్నారు. గురువారం బీసీ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ గణనలో పక్షపాతం చూపిస్తే స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ నెల 26 నుంచి ప్రారంభమయ్యే సమగ్ర కుల గణన ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొందరితో చర్చిండం ద్వార సమగ్ర నివేదిక తయారు చేయలేరని ఇంటింటి సర్వేను ప్రారంభించాలని కోరారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు సవరణ జరిగే వరకు రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంక్షేమం ఆధ్వర్యంలో చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు గుర్గురాజు, నాయకులు శంకర్, మౌలానా, నవీన్, మధు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీసీ సంఘం నాయకులు

దళితులను విభజించేందుకు కుట్ర

కొల్లాపూర్: దళితులను విభజించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి జిల్లా కన్వీనర్ డాక్టర్ మాణిక్యాల చెన్నయ్య ఆరోపించారు. గురువారం పట్టణంలోని అంబేడ్కర్ కాలనీలో కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన మాల సంఘాల నాయకుల సమావేశంలో ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా తీర్మానం చేశారు. వర్గీకరణకు వ్యతిరేకంగా ఈనెల 27వ తేదీన నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే ఆత్మగౌరవ సభకు మాలలు తరలిరావాలని కోరారు. సభకు సంబంధించిన పోస్టర్లను అంబేడ్కర్ విగ్రహం ఎదుట ఆవిష్కరించారు. బిజ్జ దేవదాసు, బిజ్జ వేణు, బండి శ్రీను, రాందాసు, మాజీ సింగిల్‌విండో చైర్మన్ జూపల్లి రఘుపతిరావు, డైరెక్టర్ శేఖర్‌రెడ్డి, బండి ఆనంద్, స్వామి, శివ, రాంచందర్, హన్మంతు, శ్రీనివాసులు, కేశవులు, కురుమయ్య తదితరులు ఉన్నారు.



కొల్లాపూర్‌లో ఆత్మగౌరవ సభ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

పోస్టర్లు విడుదల

కొల్లాపూర్ రూరల్: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఈ నెల 27న నిర్వహించే మాలల ఆత్మగౌరవ సభ పోస్టర్లను మండలంలోని కుడికిల్లలో సింగిల్ విండో డైరెక్టర్ జూపల్లి రఘుపతిరావు మాల మహనాడు నాయకులతో కలిసి విడుదల చేశారు. కార్యక్రమంలో మాలమహనాడు నాయకులు పాల్గొన్నారు.

విజయవంతం చేద్దాం

కల్వకుర్తిరూరల్: మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేద్దామని మాలమహనాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి చిన్నవెంకటేష్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ముఖ్య కార్యకర్తలతో కలిసి ఆయన మాట్లాడారు. చెన్నకేశవులు, సుధాకర్, శేఖర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఊర్కొండలో..

ఊర్కొండ: మాలల ఆత్మగౌరవ సభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను గురువారం మండల కేంద్రంలో రాష్ట్ర మాలమహనాడు కార్యదర్శి కంఠం మనోహర్ రావు ఆధ్వర్యంలో విడుదల చేశారు. మండల అధ్యక్షుడు అల్లాడి నాగేష్, నీరటి ఆంజనేయులు, కంఠం సందీప్ కుమార్ పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి వ్యక్తికి తీవ్ర గాయాలు

ఉప్పునుంతల: మండలంలోని శ్రీశైలం–హైదరాబాద్ రహదారిలోని ఫిరట్వానిపల్లి స్టేజీ సమీపంలో గురువారం బైక్ అదుపుతప్పడంతో లింగాల మండలం కోమటికుంటకు చెందిన మైబు వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడిని 108 అంబులెన్స్‌లో అచ్చంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మైబు తన స్వంత బైక్‌పై అచ్చంపేట నుంచి డిండి వైపు వెళ్తుండగా రోడ్డు పక్క నుంచి హఠాత్తుగా వచ్చిన ముంగీస బైక్ చక్రాలకు తగలడంతో అదుపు తప్పి ప్రమాదం జరిగినట్లు బాధితుడు తెలిపారు.

ఓటర్ల తొలగింపుపై మంత్రికి ఫిర్యాదు



పెద్దకొత్తపల్లి: మండలంలోని మారేడుమాంది న్నెలో 8వ వార్డుకు సంబంధించి ఓట్ల అవతవకలకు పాల్పడిన పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని మంత్రి జూపల్లి కృష్ణారావుకు గురువారం గ్రామస్తులు వినతిపత్రాన్ని అందజేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించి కలెక్టర్‌కు ఫోన్ చేసి సమస్యను వివరించారు. కుటుంబ సభ్యులంతా ఒకే వార్డులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కొండల్‌రావు, వెంకటస్వామిగౌడ్, మహేష్‌నాయక్, బాలునాయక్, బద్దినాయక్, జగన్‌మోహన్, బ్రహ్మయ్య, అమృనాయక్, సాయిబాబా, వెంకటస్వామి, శంకర్ పాల్గొన్నారు.

మంత్రి జూపల్లి ప్రత్యేక పూజలు

కొల్లాపూర్: పట్టణంలోని రాజవీధి హనుమాన్ ఆలయంలో నూతనంగా ప్రతిష్ఠించిన నవగ్రహ, గణపతి, శివలింగం విగ్రహాలకు గురువారం ఎక్సైజ్, పర్యాటక శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మంత్రిని శాలువాలు, పూలమాలతో సత్కరించారు. మంత్రి వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ మేకల రమ్య నాగరాజు, నాయకులు భానుప్రకాష్‌రెడ్డి, దూరయ్య, వనజారెడ్డి, సరిత తదితరులు ఉన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

వంగూరు: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. మండలంలోని రంగాపూర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో గురువారం వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలన్నారు. ప్రభుత్వం మద్దతు ధర రూ.2320 ప్రకటించిందన్నారు. సింగిల్ విండో చైర్మన్ కుడుముల సురేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బాలస్వామి, డైరెక్టర్లు పాండురంగారెడ్డి, ఆనంద్ రెడ్డి, నాయకులు రమేష్ గౌడ్, శంకర్ యాదవ్, సీఈఓ విష్ణుమూర్తి సిబ్బంది ఉన్నారు.

సామూహిక వ్రతాలు



నాగర్‌కర్నూల్‌రూరల్: పట్టణంలోని సీతారామ స్వామి దేవాలయంలో గురువారం ఆశ్వీయుజ మాసం పౌర్ణమి సందర్భంగా రామసహిత సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శాస్త్రోక్తంగా వేద మంత్రాల మధ్య దంపతులు వ్రతాలు ఆచరించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తిగీతాలను ఆలపించారు. కందడై శ్రీనివాసాచార్యులు,యాదగిరి, రమాదేవి పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై సస్పెన్షన్ వేటు

బల్మూర్: ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులలో అక్రమాలకు పాల్పడిన బాణాల ఫీల్డ్ అసిస్టెంట్ రాజేష్‌ను సస్పెన్షన్ చేస్తు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీఓ రాఘవులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. బాణాల గ్రామంలో రూ.74,778లు కాజేసినట్లు రుజువుకావడంతో సస్పెన్షన్ చేసినట్లు పేర్కొన్నారు.

స్వచ్ఛమైన నీటి సరఫరాకు చర్యలు

తాడూరు: గ్రామాల్లో స్వచ్ఛమైన నీటిని అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు మిషన్ భగీరథ గ్రిడ్ అధికారులు భరత్‌సింహారెడ్డి, శ్రీధర్‌రావు, శివశంకర్‌లు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతువేదికలో మిషన్ భగీరథ గ్రామ తాగునీటి సహాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. తాగునీరు కలుషితం కాకుండా నివారించేందుకు గ్రామ సహాయకులు తగిన నైపుణ్యాలను కలిగి ఉండాలని పేర్కొన్నారు. నీటి సరఫరా చేస్తున్న సమయంలో పైపులు పగిలినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ట్యాంక్‌లను శుభ్రపరిచే విధానం, క్లోరినేషన్ చేసే పద్ధతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీఓ బ్రహ్మచారి, కే శంకర్, ఆయా గ్రామాల తాగునీటి సరఫరా సహాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శివశంకర్

తాగునీటిపై అవగాహన

నాగర్‌కర్నూల్‌రూరల్: మండలంలోని మంతటిలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు గురువారం తాగునీటి వినియోగంపై గ్రామ పంచాయతీ సిబ్బందికి అవగాహన కల్పించారు. పైపులు లీకేజీలు అయిన అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎంపీడీఓ కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీటిపై అవగాహన

తెలకపల్లి: గ్రామాలలో మిషన్‌భగీరథ నీటి సరఫరా బాధ్యతగా చేయాలని మిషన్ భగీరథ ఏఈ శివరాజు అన్నారు. గురువారం మండలంలోని దాసుపల్లి రైతువేదికలో గ్రామ పంచాయతీలో పని చేస్తున్న తాగునీటి సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నీటి ట్యాంకులను శుభ్రం చేయడం, క్లోరినేషన్, పైపులైన్ లీకేజీ సరిచేయడంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

అచ్చంపేట రూరల్: స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదామని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చిరు. గురువారం అచ్చంపేటలో బీజేపీ సభ్యత్వ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక సభ్యత్వం ఉన్న రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందున్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మండికారి బాలాజీ, బీజేపీ సభ్యత్వ జిల్లా కో ఇన్‌చార్జ్ సైదులు యాదవ్, అచ్చంపేట ఇన్‌చార్జ్ రామకృష్టారెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు జానకి, జిల్లా కార్యదర్శి శ్రీనునాయక్, చందూలాల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సుధాకర్‌రెడ్డి

రైతుభరోసా నిధులు విడుదల చేయాలి

వంగూరు: రైతుభరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టసుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. పంట పెట్టుబడికి డబ్బులు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాగి రామకృష్ణ రెడ్డి, బీమయ్య, సైదులు, కృష్ణ, రాఘవేందర్, భాస్కర్ రెడ్డి, కొండల్ రెడ్డి, గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



వెల్దండ: మండలంలోని తిమ్మినోనిపల్లి గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు కావడంతో గ్రామానికి చెందిన నాయకులు గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో పాటు మంత్రుల చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, నాయకులు ప్రశాంత్‌రెడ్డి, శేఖర్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, శోభన్‌బాబు, నరసింహ, రామ్‌జీ, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

కొమురం భీం వర్ధంతి



అచ్చంపేట రూరల్: పట్టణంలోని ఆశ్రమ పాఠశాలలో గురువారం కొమురంభీం వర్ధంతిని నిర్వహించారు. కొమురంభీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన పోరాట పటిమను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు, చాక్లెట్లు పంచిపెట్టారు. హెచ్ఎం లింగస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మన్ననూర్: స్థానిక ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో విప్లవ వీరుడు కొమురం భీం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి గురువారం ఐటీడీఏ పీఓ రోహిత్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐటీడీఏ ఏఓ జాఫర్ ఉసేన్, ఏపీఓ యాదమ్మ, జీసీసీ మేనేజర్ సంతోష్ కుమార్, డీఈ వెంకటేశ్వర్ సింగ్, డిప్యూటీ డీఈఓ శంకర్, సీసీ లక్ష్మయ్య, రమణ, రవి, శంకర్ చెంచు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా హక్కుల సాధనకు ఉద్యమిస్తాం



నాగర్‌కర్నూల్‌రూరల్: మహిళా హక్కుల సాధనకు ఉద్యమిస్తామని ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత అన్నారు. జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఐద్వా రాష్ట్ర నాల్గో మహాసభల వాల్‌పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను అమలు చేయాలన్నారు. మహిళలపై వివక్షత పాటిస్తూ చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా



తాడూరు: దళితులపై దాడిచేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు భరత్ మాట్లాడుతూ మండలంలోని పాపగల్‌లో దసరా పండుగ సందర్భంగా కులవివక్షతతో దళితులను అవమానించి కులం పేరుతో దూషించిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ నెల 13 పోలీసులకు ఫిర్యాదు చేసిన కేసు నమోదు చేయకుండా జాప్యం చేయడం తగదన్నారు. కార్యక్రమంలో విజయ్, శివుడు, బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



ఉప్పునుంతల/ పెంట్లవెల్లి: పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని ఉప్పునుంతల, పెంట్లవెల్లి పశువైద్యాధికారులు దీప్తి, యాదగిరిలు కోరారు. ఆయా మండలాల్లో పశువులకు వారు టీకాలు వేశారు. 18న ఉప్పునుంతల మండలంలోని జప్తీ సదగోడులో పశువైద్య శిబిరం నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు.

సోదరభావంతో మెలగాలి



తాడూరు: ప్రతిఒక్కరు సోదరభావంతో మెలగాలని సీఐ కనకయ్య అన్నారు. గురువారం మండలంలోని ఐలాన్‌పల్లిలో దసరా సందర్భంగా కొందరు దాడులు చేసుకోవడంతో సీఐ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సీఐ గ్రామస్తులతో మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందరు కలిసిమెలిసి ఉండాలన్నారు. ఘర్షణలు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. యువత సన్మార్గంలో నడవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు జయపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో యజ్ఞం

తాడూరు: మండలంలోని సిర్సవాడ లక్ష్మీనర్సింహ స్వామి ఆలయ ఆవరణలో పౌర్ణమిని పురస్కరించుకొని గురువారం యజ్ఞం నిర్వహించారు. ఆలయంలో స్వామివారికి సహస్రనామహోమం, అభిషేకం, వివిధ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. నెల్లూరు వాస్తవ్యులు విజయలక్ష్మీ,రామయ్య దంపతులు యజ్ఞంలో పాల్గొన్నారు. పలువురు దంపతులు హాజరయ్యారు. పూజారి జగదీశ్వరాచారి, భక్తులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

కొల్లాపూర్ రూరల్: మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన హరికృష్ణ రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.